# స్నేహమే...నా జీవితం

అవధానుల జగన్నాథ రావు
మల్లంపల్లి గాంధీ రామారావు

"ఎక్స్యూజ్ మీ ప్లీజ్

తలెత్తి చూశాను బిజినెస్ క్లోజింగ్ అవర్సులో వచ్చిన ఈ అవతారం ఎవరా అని ఆశ్చర్యంగా

ఆర్ యూ సుబ్బారావ్ !

యస్ ప్లీజ్! మీ పేరూ ! అన్నాను తెలుగులో

రాజారావండి చిరునవ్వుతో సమాధాన మిచ్చాడు అందమైన ముఖం వంకీల జుత్తు వైట్ షర్ట్ ఎంతో ఆకర్షణీయంగా ఉన్నాడు ఆ వ్యక్తి

టేబుల్ పైని లెడ్జరుని మూసి ఆఫీసర్‌తో చెప్పి రోడ్డుమీద పడ్డాం యిద్దరం

అండమానులో ఉన్న ఆంధ్రుడికి ఆవకాయ గోంగూర పచ్చడీ కమ్మటి ఆవు నెయ్యి గడ్డ పెరుగుతో కడుపునిండా అన్నం పెట్టినట్టు అనిపించింది – కొత్తగా పరిచయమైన వ్యక్తి స్వచ్ఛమైన తెలుగు వినేసరికి

అనకాపల్లిలో పుట్టి అక్కడే పెరిగి గ్రాడ్యుయేషన్ చేసి ఉద్యోగాల వేటలో అలసి సొలసి ఇక లాభం లేదని ఆత్మహత్య చేసుకుందామనుకునే తరుణంలో

ఆంధ్రా బ్యాంక్ పాట్నా బ్రాంచ్‌లో క్లర్కుగా ఈ ఉద్యోగం వచ్చింది ఉద్యోగం వచ్చిన సంతోషంలో

ఎంతో ప్రేమగా అమ్మ నా సంచీలో ఉంచిన ఆవకాయ సీసా గోంగూర పచ్చడి సీసా తీసి వేరే పెట్టేశాను చాదస్తంగా ఉంటుందని

ఉద్యోగంలో చేరిన పది రోజులగ్గాని తెలిసి రాలేదు – ఎంత తెలివి తక్కువ పని చేశానో!

అట్టలల్లాంటి సుఖా రొట్టెలు నీళ్ళలాంటి పప్పు ఏవేవో మశాలాలు దట్టించి వండిన బంగాళా దంప కూర తినేసరికి తెలిసొచ్చింది ఇంట్లో వదిలేసి వచ్చిన పచ్చళ్ళ విలువా అమ్మ చేతి వంట రుచీ

* * *

బెంగుళూరులో ఏవో ఎగ్రికల్చరల్ పంపులు తయారు చేసే కంపెనీలో సేల్సు యింజనీరుగా పని చేస్తున్న రాజారావు బీహారులో ఆ పంపులకున్న మార్కెట్ స్టడీ చేయడాని కొచ్చాడు అతని కలుపుగోలుతనం చూసేసరికి –

పాత తెలుగు సినిమాల్లో రేలంగి హాస్యమూ ఘంటశాల పాడిన మధురమైన పాటలూ

మావూళ్ళో నాలుగు రోడ్ల జంక్షన్‌లోని వూబయ్య హొటల్లోని సాంబారిడ్లీ ఘుమ ఘుమలూ జ్ఞాపకం వచ్చేవి

ఉన్న రెండు రోజుల్లో మా తిరుగుళ్ళకి సినిమాలకీ తిళ్ళకీ వంద రూపాయిలదాకా ఖర్చు పెట్టాడు రాజారావు

స్టేషన్‌కి వెళ్ళి వీడ్కోలు యిస్తూ వీలుంటే తప్పకుండా మళ్ళీ రమ్మనీ వచ్చే ముందు ఉత్తరం వ్రాయమనీ మరీ మరీ చెప్పాను

బహుశా రావడానికి కుదరదేమో అన్నాడు రాజారావు కొద్దిగా బరువెక్కిన గొంతుకతో

ట్రైన్ వెళ్ళిపోతుంటే మనసంతా అదోలా అయిపోయింది

ఎవరో ఆత్మీయుణ్ణి కోల్పోయినట్లనిపించింది

ఆరోజు రాత్రి అన్నం సయించలేదు

భగవంతుడా! రాజారావు కనీసం మరోసారి వచ్చేట్లు చేసి మా స్నేహాన్ని శాశ్వతం చేయి తండ్రీ అని ప్రార్థించుకున్నాను భగవంతుణ్ణి చాలాసార్లు

* * *

వారం రోజులు గడిచాయి కాల చక్ర గమనంలో మనసు కాస్త కుదుట బడింది

సార్! ఆప్ కా టెలిగ్రామ్! అన్నాడు ప్యూన్ పాండే ఎర్రటి కాగితాన్ని చేతి కందిస్తూ

అమ్మ అనారోగ్యం ఆమెకి నామీద బెంగ తలచుకొనేసరికి ఒక్కసారిగా ఒంటినిండా చెమట్లు పోశాయి అంత చలికాలంలోనూ

వణుకుతున్న చేతుల్తో టెలిగ్రాం ఓపెన్ చేశాను

ప్లీజ్ ఎటెండ్ తర్టీంత్ మార్నింగ్ ట్రైన్ రాజారావ్ అని ఉంది

అర క్షణంలో అంత దుఃఖమూ మటు మాయమయింది

హడావుడిగా వాచీ చూశాను పన్నెండో తారీఖు

అమ్మయ్య అనుకొని టెలిగ్రామ్ డిపార్ట్‌మెంటు వాళ్ళకి మనసులోనే దన్యవాదాలర్పించుకున్నాను

* * *

సాదారణంగా ఆలస్యంగావచ్చే ఆ రైలు ఆ రోజు మాత్రం సరిగ్గాటైముకి వచ్చింది

హొటల్ చాణక్యకి పోనిమ్మని చెప్పండి అన్నాడు రాజారావు టెంపో ఎక్కుతూ

కంకడ్ బాగ్ చలీయే! అన్నాను టెంపో డ్రైవర్‌తో

రాజారావు ఈసారి మీరు నాతో బాటు మా యింట్లో ఉంటారు ఎప్పుడూ పెద్ద పెద్ద హొటళ్ళలో గడిపే మీకు కాస్త యిబ్బంది అయినా నా మాట కాదనరనుకుంటాను అన్నాను రాజారావుతో చనువుగా

సమ్మోహనకరమైన రాజారావు చిరునవ్వు ఔనని సమాధానం చెప్పింది

టాక్సీ వాడికి డబ్బు లిచ్చి పంపించి వీధి తలుపు తట్టా

అజయ్‌సింగ్ వచ్చి తలుపు తీశాడు

మిగిలిన రూంమేట్సిద్దరికీ రాజారావుని పరిచయం చేశాను కాఫీలు కానిచ్చేసరికి బేంక్ టైం కావచ్చింది

దుర్గా పూజా శెలవులకి మూడు రోజులు శలవులుండటం మరో రెండు రోజులు శలవు పెట్టి దగ్గరలో ఉన్న స్వంత ఊరికి బయలు దేరుతున్న స్నేహితు లిద్దరూ కావలిసిన వస్తువుల్నీ కాసిని బట్టల్నీ బేగుల్లో పెట్టుకుని ఆఫీసుకి బయలుదేరారు

లంచ్ టైమ్‌లో వస్తాను ఇద్దరం కలిసి భోజనం చేద్దాం అంతవరకూ రెస్టు తీసుకోండి అని చెప్పి బయలు దేరేంతలో

గురూగారూ! రిస్ట్ వాచ్ ట్రెయిన్‌లో కిందపడి ఆగిపోయింది కాస్త మీ వాచీ యిచ్చి వెళ్దురూ అన్నాడు రాజారావు

యాంత్రికంగా అప్పుడే కొన్న హెచ్ ఎం టీ వారి ఆటోమేటిక్ వాచి రాజారావు చేతి కిచ్చి రోడ్డు మీద పడ్డాను

* * *

ప్యూన్‌ని పంపించి దోస్తీ సినిమా ఫస్ట్ షోకి రెండు టిక్కట్లు తీయించాను



లంచ్ టైముకి పనులన్నీ పూర్తి చేసుకొని ంటికి దారి తీశాను

యింటి కొచ్చేసరికి గ్మాడెజ్ నవతాళ్ జాగాలో క్–2 చిన్న తాళం కప్ప దర్శన మిచ్చింది తాళం ధ్యలో గుండ్రంగా చుట్టి ఉన్న చిన్న కాయితాన్ని ం చదువుకున్నా

పక్కింట్లో తాళం ఉంది తీసుకోండి మీ జారావ్ తాళం తీసిన వెంటనే రూమ్ స్థితి చూసే కి కళ్ళు బైర్లు కమ్మాయి బట్టలన్నీ నేలమీద ందర వందరగా పడి ఉన్నాయి

మంచం మీద కూలబడ్డాను

కాస్త తెలివి తెచ్చుకొని ముఖ్యమైన వస్తువుల ం గాలించాను నాన్న ఆప్యాయంగా కొనిచ్చినవి పీ సూట్‌కేసూ ఎలారం టైం పీస్ టేప్ రికారడరూ ల్లోని కొత్త బట్టలూ కెమెరా ముఖ్యమైన స్తువు లేవీ కనబడలేదు

ఒక్కసారి కాళ్ళ కింది భూమి లేనట్లూ పాతాళం లోకి కూరుకు పోయినట్లూ అనిపించింది

టేబిల్ మీద మడిచి పెట్టిన కాయితాన్ని విప్పి ఆత్రంగా చదవడం మొదలు పెట్టా

శ్రీ సుబ్బారావుగార్కి

నమ్మించి దగా చేశానని చింతించకండి మీరు నన్ను నమ్మకపోతే మోసం చేయడమన్న ప్రసక్తే లేదు మీ ఆదరాభిమానాలకి ధన్యవాదాలు మీకు స్నేహం ప్రాణప్రదమైంది కావచ్చు గాని నాకు మాత్రం స్నేహమే జీవితం క్షమించలేరని తెలిసినా క్షమించమని అర్థిస్తూ

మీకు యిటుపై ఏమీ కాని
రాజారావ్

* * *

సుబ్బారావ్ వ్రాసిన ఉత్తరంలోని 'స్నేహమే నా జీవితం' అన్న వాక్యం స్నేహమనే పదానికి కొత్త అర్థం చెప్పినట్లు అనిపించింది టైమ్ చూసు-కుందామని ఎడమ చేతి వైపు చూసుకున్నా అప్రయత్నంగా

వాచీ లేని చేయి జరిగి పోయిన నిలువు దోపిడీని మరోసారి జ్ఞాపకం చేసింది